విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 05 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఘనంగా సీపీఐ జిల్లా మహాసభలు

వార్త 8లో

వర్గ పోరాటాల ఘన చరిత్ర సిపిఐదే

- వందేళ్ళ ఎర్రజెండా భవిష్యత్తు
- తరాలకు దిక్సూచి
- మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

- ప్రజా చైతన్యంలో కీలక భూమిక కమ్యూనిస్టులదే
- పి. హరినాథ్ రెడ్డి

భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాల ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. సిపిఐ తిరుపతి జిల్లా ప్రతినిధుల మహాసభలు సోమవారం సూళ్లూరుపేట సత్య సాయి కళ్యాణ మండపంలో చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, బండి చలపతి, నదియా అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన జల్లి విల్సన్ మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ ముష్కరులకు వ్యతిరేకంగా పోరాడడం జరిగిందని, స్వాతంత్రానంతరం కార్మిక కర్షకుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు అవుతోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో మోడీ దేశాన్ని పాలి స్తున్నాడు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం అనే నినాదంతో మత కలహాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు.

- వార్త మెయిన్ పేజీలో

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం

- ఆస్పత్రి అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర - వెదురుకుప్పం: రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రుల కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందించాలని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరు నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

2లో

కలెక్టరేట్ వద్ద

రైతు ఆత్మహత్యాయత్నం

అనేక సంవత్సరాలుగా తన భూమి సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయిన ఓ రైతు సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

వార్త మెయిన్‌లో

నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం

విశాలాంధ్ర - చిత్తూరు: అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటన చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలో చోటు చేసుకుంది. గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి పంచా యతీలోని సర్వేరెడ్డిపల్లికి చెందిన

2లో

తిరుమలలో రద్దీ నియంత్రణకు..

టిటిడి కీలక నిర్ణయాలు

కొత్త విధానాలపై భక్తులు సంతృప్తి

2లో



టిటిడి కీలక నిర్ణయాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో రద్దీకి అనుగుణంగా టిటిడి చర్యలు తీసుకుంటుంది టీటీడీ కీలక మార్పులను ప్రయోగాత్మకంగా అమలు చేస్తుంది గతం కంటే శ్రీవారిని దర్శించుకుంటున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది అదే సమయంలో క్యూ లైన్ల నిర్వహణ కోసం కొత్త విధానాలను అమలు చేస్తున్నారు భక్తుల వసతుల కోసం కొత్త కార్యాచరణ అమల్లోకి వచ్చింది అదేవిధంగా సాంకేతికత వినియోగం పైన టిటిడి ఫోకస్ చేసింది టిటిడి తాజా నిర్ణయాలతో భక్తులకు ప్రయోజనకరంగా మారుతుంది తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలు మెరుగ్గా కనిపిస్తున్నాయి టీటీడీ భక్తుల సౌకర్యార్థం అనేక ప్రక్షాళన చర్యలు చేపట్టింది మెరుగైన సేవలు రద్దీ నియంత్రణకు టిటిడి పలు సంస్కరణలు అమలు చేస్తుంది క్యూలైన్ మేనేజ్మెంట్ క్రౌడ్ మేనేజ్మెంట్ విధానాల అమలతో రద్దీని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలతో భక్తులకు త్వరగా దర్శనం అందుతుంది 20 24 జూలైలో 22 లక్షల 13 వేల 330 మంది శ్రీవారిని దర్శించుకోగా 20 25 జూలైలో ఆ సంఖ్య 23 లక్షల 76, వేల 949 కి చేరింది లడ్డూల ఉత్పత్తి సుమారు 19.63 శాతం మేర పెరిగింది ఈ ఏడాది వేసవి సెలవుల్లో కంటే తర్వాత అధిక సంఖ్యలో భక్తులు వచ్చినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి టికెట్లు దర్శన విధానంలో టిటిడి తెచ్చిన మార్పులు సత్ఫలితాలు ఇస్తున్నాయి ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి టిక్కెట్లు జారీ ఎక్కువ మందికి శ్రీవారి దర్శన భాగ్యం కలగడంతో గదులకు రద్దీ తగ్గింది దర్శనం కోసం ప్రతి భక్తుడి కౌంట్ నమోదు అవ్వడం క్యూ లైన్ లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో రద్దీ నియంత్రణ సాధ్యమవుతుంది దీంతో పాటు ముందస్తుగా ఆన్లైన్ బుకింగ్స్ కూడా ఎక్కువయ్యాయి టిటిడి అధికారులు రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కువగా ఉన్న భక్తులను ఫ్రీ జోనులకు తరలించి తోపులాటలు జరగకుండా నియంత్రిస్తున్నారు అనూహ్య రద్దీ ఏర్పడినప్పుడు ముందుగా భక్తులను అప్రమత్తం చేస్తున్నారు అధికంగా ఉండే భక్తులు రోడ్లపై ఇబ్బందులు పడకూడదని పిఎసి లలో వసతులు కనిపిస్తున్నారు గతంలో ఉదయం 10 గంటల నుంచి మొదలయ్యే బ్రేక్ దర్శనాలను ప్రస్తుతం ఉదయం 5:45 గంటలకు ప్రారంభించి 10 11 గంటల లోపు ముగిస్తున్నారు దీంతో సర్వదర్శనం చేసుకునే భక్తులకు అవకాశం లభిస్తుంది తిరుప్పావడ అభిషేకం సేవలను నిర్జిత సమయంలోపు పూర్తి చేయడంతో ఆలస్యం కాకుండా భక్తులు సులభంగా శ్రీవారిని దర్శించుకుంటున్నారు దీంతో పాటుగా కొత్త నిర్ణయాలను ముందుగా ప్రయోగత్మకంగా అమలు చేసి పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టడం ద్వారా భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా టిటిడి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కలుగుతుంది ఫలితంగా భక్తులకు ఈ నిర్ణయాలు మేలు చేస్తున్నాయి.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం

(మొదటి పేజీ తరువాయి) ఇందులోభాగంగా పాలస ముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి ఆసుపత్రిని ప్రారంభిం చారు.అనంతరం భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్‌సిసిబి), చిత్తూరులో తమ సమగ్ర సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ కింద ప్రారంభిస్తారన్నారు.హెచ్‌సిసిబి కార్యక్ర మాలలో భాగంగా వర్చువల్ విధానంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చౌడే పల్లె, శాంతిపురం, తవణంపల్లె, పాలసముద్రం, బుగ్గ అగ్రహారం మరియు బైరెడ్డి పల్లె గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం జరుగు తుందన్నారు.పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే థామస్, కోకో కోలా కంపెనీ ప్రతినిధిహిమాన్షు ప్రియదర్శన్, శివారెడ్డి, ఆర్డిఓ అనుపమ, డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఆర్థిక సంఘం నిధులతో 3500 విలేజ్ లెవెల్ హెల్త్ క్లినిక్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సుమారు1095 కోట్ల రూపాయలు నిధులు పనులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింద న్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంత చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్‌ను అభినందించారు.ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత , పారిశుధ్యం,నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మన ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుందని అన్నారు.ప్రజారోగ్య కేంద్రాలను (పిహెచ్ సి) ఆధునీకరించటం , స్వచ్ఛమైన తాగునీటిని పొందడం , స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా, హెచ్‌సిసిబి మన ప్రజల శ్రేయస్సును మెరుగుపరుచుటకు చర్యలు జరుగుతాయన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు ఉన్నాయని తెలిపారు,108,104, గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం,108,104 వాహనాలను పటిష్టం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుచున్నామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలు సిఎంసి ఆసుపత్రి నందు ప్రవేశించుటకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి,ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా వేలూరు లోని సీఎం ఆసుపత్రి నందు అనుమతి కొరకు క్యాబినెట్ దృష్టికి తీసుకునిపోయి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు,రాబోయే రోజులలో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మానవ వనరుల శాఖామంత్రి లోకేష్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహన్ కృష్ణ, శివారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం

(మొదటి పేజీ తరువాయి) వాసయ్య (55) అనే వ్యక్తికి వివాహమై పిల్లలు కూడా ఉన్నారు. వాసయ్య మేకలు మేపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన మహిళ కూడా తన నాలుగేళ్ల చిన్నారితో కలిసి మేకలు మేపుకోవడానికి వెళ్లింది. ఈ క్రమంలో ఆ మహిళకు సంబంధించి మేకలు దూరంగా వెళ్లడంతో తన నాలుగేళ్ల చిన్నారిని అక్కడ ఉంచి మేకలను తోలుకు రావడానికి వెళ్లింది. అప్పటికే మేకలు మేపుకోవడానికి వెళ్లిన వాసయ్య ఒంటరిగా ఉన్న చిన్నారిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆ చిన్నారి కేకలు వేయడంతో హుటాహుటిన ఆ చిన్నారి తల్లి వచ్చి వాసయ్యను వారించి తదుపరి గంగాధర నెల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తేరణి దళితవాడ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయండి: సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : నగరిలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ గ్రామ కమిటీ నాయకులు తంగరాజ్ అధ్యక్షతన ఏం ఆర్ ఓ కార్యాలయం దగ్గర ఇంటి స్థలానికి సంబంధించి ధర్నా నిర్వహించడ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగిరి మండల పరిధిలోనీ తెరని దళిత వాడలో నివసించు నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరిగింది. అర్జీలను పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి లో విచారించి నిజమైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెరని దళితవాడలో నివాసముం టున్న పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరడం జరిగింది. తేరణి దళితవాడలో పూర్తిస్థాయిలో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తుంచి వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో గ్రామాలలో మూడు సెంట్లు , గ్రామంలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి వాటికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ అర్హులు అయిన వారికి ఇంటి స్థలాలుకు భూమి పంచాయతీలో ప్రభుత్వ భూమిని గుర్తించి స్థానికంగానే ఇంటి పట్టాల వాళ్ళని లేనిప క్షంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఉపయోగించి భూమి కొని అయినా వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరడం జరిగింది. గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం బాధాకరం ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మరియు సచివాలయ సిబ్బందిని పంపి క్షేత్రస్థాయిలో విచారించి న్యా యం అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూములు పూర్తిగా సర్వే చేసి భూములు ఉన్నచోట ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ సిపిఐ పార్టీ నగరి రూరల్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం పట్టణ నాయకులు ముత్తు యేసయ్య మహేంద్ర మరియు గ్రామ కమిటీ నాయకులు తంగరాజు రవి కన్నన్ లోకేష్ ఉదయ్ శివ ప్రేమ రాజు మహిళా నాయకులు శ్యామల కోమల తిరుమల సరో ఏఐటియుసి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌తో సమస్యలు పరిష్కారం

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజాదర్బార్ కు ప్రజలు రావాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి పిలుపునిచ్చారు ఆయన సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ ప్రజా దర్బార్ కు పలువురు ప్రజలు వారి సమస్యల ను అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది ఆయన పలు సమస్యలను అక్కడకక్కడే పరిష్కారం చేసి ప్రజలకు సాయం చేయడం జరిగింది కొన్ని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అధికారులు ఈ సమస్యలన్నిటిని త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట బస్టాండ్ లో సోమవారం లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ వారి అద్వర్యం లో స్థానిక బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, లయన్స్ క్లబ్ సభ్యు లు ఏడుకొండలు మనుమడు చిన్నారి ప్రనవ్ పుట్టిన రోజు ను పురస్కరించుకొని ఈ అన్నదానం చేయడం జరిగింది, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఆదిశేషా రెడ్డి , అధ్యక్షులు లలిత ,కార్యదర్శి అరుణకు మారి ,ట్రెజరర్ జానకి రెడ్డి పర్యవేక్షణలో లో అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. క్లబ్ సభ్యులు రఘురామి రెడ్డి, అప్పారావు, అంకుల్ రావు, మురళీధర్, వసుంధర, సంగీత తదితరులు పాల్గొన్నారు.

భాస్కరమ్మ, నిరంజన్‌కు నివాళులు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందిన ఉగ్రాణం భాస్కరమ్మ, కుంట్ర పాకం నిరంజన్ కు ఎమ్మెల్యే పులివర్తి నాని నివాళులర్పించారు. సోమవారం వారి ఇళ్ళ వద్దకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. స్థానిక నాయకులతో కలిసి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. మీ కుటుంబాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడం పై 6 వార్డు చేనేత కార్మికుల ప్రతినిధి గురజాల పద్మజ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా చేనేత కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి సాధారణ మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చినందుకు చేనేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 వేల చేనేత కార్మిక కుటుంబాలకు ఈ ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తీర్థం వెంకటేశ్వర్లు, నీలి వెంకటేశ్వర్లు, పైడి చంద్రబాబు, ఆదిన మునిరాఘవులు, సప్రం గరటయ్య, బత్తల సుబ్రహ్మణ్యం, బత్తల వెంకటేశ్వర్లు, బశాబత్తిని మోహన్, యుగంధర్, లీలా, మీనా, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పీ4 పథకాన్ని విజయవంతం చేయాలి

ఎంపీడీఓ కే.రామచంద్ర

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండల సమాఖ్యలో సోమవారం జరిగిన సంఘమిత్రల సమావేశంలో మండల అభివృద్ధి అధికారి కే. రామచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 పథకాన్ని గ్రామస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లోని నిరుపేదలను గుర్తించి,వారి వివరాలను సేకరించి సచివా లయ సిబ్బందికి అందజేయాలని,తద్వారా బంగారు కుటుంబాలకు అవస రమైన మద్దతు అందించాలని సూచించారు.అలాగే జనాభా నిర్వహణ విధానంపై అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. వయోజన విద్యాధికారి శైలజ మాట్లాడుతూ 'అక్షర ఆంధ్ర ఉల్లాస' కార్యక్రమాన్ని అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు రఫీ మహమ్మద్, శంకరయ్యలు మాట్లాడుతూ మహిళలు ఇంటివద్దే దూర విద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్ చదివే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏపీఎంలు,సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఏపీపీజీసెట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించండి: ఏఐఎస్ఎ, ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పీజీ కోర్సులకు సంబంధించి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని సోమవారం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోనున్న ఏపీ పీజీసెట్ కన్వీనర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లకు ఏఐఎస్ఎ, ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి చిన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదలై దాదాపు నెల రోజులు గడుస్తున్నా నేటికీ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించ కపోవడం ఏ మాత్రం సరి కాదని, ప్రభుత్వ యూనివర్సిటీలు పిజి విద్యార్థులు లేక తరగతి గదులు ఖాళీగా దర్శనమిస్తున్నాయని, దాదాపు వేల మంది విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వల్ల ఉన్నత విద్య పూర్తిగా నాశనమయిందని, ఇప్పుడైనా వర్సిటీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించి యూనివర్సిటీలే స్వయంగా అడ్మిషన్లు చేపట్టుకునే విధంగా విధానాలు రూపొందించాలని వారు కోరారు. అనంతరం ఏపీపీజీసెట్ కన్వీనర్ వీసీ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ప్రతి ఎంట్రన్స్ టెస్ట్ కు రెండు రకాల కన్వీనర్లని ప్రభుత్వం నిర్ణయిస్తుందని, పరీక్షలు నిర్వహించడం ఫలితాలు విడుదల చేయడం వరకే నా నా పరిధి అని, అడ్మిషన్లకు సంబంధించి ఉన్నత విద్య మండలి మరొక కన్వీనర్ ని నియమిస్తుందని, మీయొక్క విజ్ఞప్తిని ఉన్నత మీదే మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

యోగాసన పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన తిరుపతి జిల్లా బృందం

విశాలాంధ్ర - తిరుపతి: ఆరోగ్యవంతంగా జీవించడానికి ప్రతి ఒక్కరు యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి అని యోగాసనా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన వొక విజయ్ కుమార్ బాలరెడ్డి, ప్రముఖ కార్డియాల జిస్ట్ వనజ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. యోగాసన్న స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో తిరుపతి కేంద్రంగా విద్యోదయ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ లో ఆదివారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.నిస్వార్థంగా విరాళాలు ఇచ్చిన హాసిని ఎలక్ట్రానిక్స్, ఇంంక్ పార్ట్, స్వగృహా డలపర్స్, మను విష్ణు మ్యూచువల్ ఫండ్స్, క్యాండార్ స్కూల్, గణేష్ ఎంటర్ప్రైజెస్, చిరంజీవి, లేఖ పింక్ పాలెట్ సౌజన్యంతో 10 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు మధ్య వయసు గల వారు మొత్తం 10 విభాగాల్లో ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్ట్ యోగాసన, రిథమిక్ యోగాసనా,తదితర విభాగాలలో మొత్తం 130 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో ప్రథమ స్థానం నిలిచిన వారిని ఈనెల ఆగష్టు 21 నుంచి 24 వరకు జరగబోయే రాష్ట్ర యోగా పోటీలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తిరుపతి అధ్యక్షులు కైలాసింగ్ రాజపురోహిత్, ఉపాధ్యక్షులు అమర్ నాథ్, ఓటేరు కృష్ణ.ప్రధాన కార్యదర్శి ముని మంజుల, జాయింట్ సెక్రెటరీ టెక్నికల్ సుబ్రహ్మణ్యం, స్టేట్ అబ్జర్వర్ పెంచలయ్య, జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బాలాజీ,కమిటీ సభ్యులతో బహుమతులిచ్చారు.

ఏపీ ఉమెన్ హెల్త్ ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా సుగుణ

విశాలాంధ్ర - తిరుపతి : ఏపీ. ఉమెన్ హెల్త్ ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా సుగుణ, జనరల్ సెక్రెటరీలు గా ఆర్. కె. మంజుల, జి ప్రశాంతి, ఎం మంజుల, జే మమతతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం విజయలక్ష్మిని ఎంపిక చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు వి.కే.ఎన్. జయలక్ష్మి . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సి.హెచ్వో.లు, పి.హెచ్.ఎన్., హెల్త్ సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం. సమస్యలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గత ఐదు సంవత్సరాలుగా ఆర్. సి.హెచ్. ఇన్సెంటు రాలేదన్నారు. 221 1 హెడ్ ఉన్న వాళ్లకు గత ఐదు సంవత్సరాలుగా ఎఫ్. టి .ఏ. రాలేదన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా జి.పి.ఎఫ్. లోన్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ.ఎన్.ఎం. లకు వివిధ రకాల యాప్. లకు వివిధ రకాల యాప్లు పెట్టి పని ఒత్తిడి పెంచడం జరిగిందన్నారు. దానికి తోడు సర్వర్స్ పని చేయకపోవడం వల్ల ఏ.ఎన్.ఎం. లకు మెమోలు ఇవ్వడం సరి కాదన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏ. జ్యోతిర్మయి, ఉపాధ్యక్షులుగా జి .సంపూర్ణ, ఏ. శిరీష, పి. వెంకటరత్నం, బి .శాంతి, బి. ఉష, పి. పవిత్ర లను నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకురాలు పాల్గొన్నారు.

జాతీయ చేనేత సదస్సుకు ఆహ్వానం

విశాలాంధ్ర - పెనుమూరు: ఢిల్లీలో జరగబోయే ఈనెల 7న జాతీయ చేనేత సదస్సుకు పెనుమూరు మండలం పోలికల పంచాయతీ గొడుగుమానపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ షణ్ముఖ వర్మకు చేనేత సదస్సుకు ఆహ్వానం అందినట్టు తెలిపారు ఈ సందర్భంగా ఈనెల ఏడో తేదీ. ఢిల్లీలో జరగబోయే రాష్ట్రపతి ద్రౌపది మురుము అధ్యక్షతన జాతీయ చేనేత సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో చేనేతలకు ఉన్నటువంటి కష్టాలు వాటిని గురించి వివరించడం జరుగుతుందన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 302 అర్జీలు : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూ పాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -163, పంచాయతీ రాజ్ -17, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -11, పౌర సరఫరాల శాఖ -12, స్కూల్ ఎడ్యుకేషన్ -8, గురుకుల పాఠశాల -17, ఎండోమెంట్ -2, అటవీశాఖ -1, సమగ్ర శిక్ష -3, రూరల్ పావర్టీ -15, పబ్లిక్ హెల్త్ -8, ఇరిగేషన్ -1, కో- ఆపరేటివ్ సొసైటీ -1, తుడా -1, విద్యుత్ శాఖ -6, పోలీస్ -18, రూరల్ వాటర్ సప్లై -1, జిఎస్డబ్ల్యూఎస్ -4, జాతీయ రహదారులు -1, హయ్యర్ ఎడ్యుకేషన్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1 ఎంప్లాయిమెంట్ -1, వ్యవసాయ శాఖ -2, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ -2, రోడ్స్ అండ్ బిల్డింగ్ -2, వికలాంగులు శాఖ -1, టీటీడీ -1 వెరసి మొత్తం 302 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏర్పాటు చేసిన పరిశ్రమలు యజమానులు వేల ఎకరాలు భూములు ప్రభుత్వ నుండి భూములు తీసుకుని ప్రస్తుతం మూతపడి శిథిలావస్థలో ఉన్నాయని ,కేవలం 5 సంవత్స రాల కూడా పరిశ్రమలు నడపలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివా సులురెడ్డి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు మండలంలో వేల ఎకరాల్లో ఏర్పాటుచేసిన ఎస్.బి. క్యూ స్టీల్ పరిశ్రమ , చింతవరంలో ఏర్పాటు చేసిన మాస్ అపెరల్ ఫ్యాబ్రిక్ పరిశ్రమలు కోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద రుణాలు పొంది నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. పేదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములు బడా బాబులకు అప్పగించి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు . అదేవిధంగా పరిశ్రమలు కోసం తీసుకున్న భూములలో సిలికా వ్యాపారం చేయాలని ప్రభుత్వ అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. దీనిని కాంగ్రెస్ పార్టీ ఖండించింది నిరుపయోగంగా ఉన్న భూములు ఆయా ప్రాంతాల్లో రైతులకు పంచాలని కాంగ్రెస్ పార్టీ నేతలు సూచించారు . ఈ కార్యక్రమంలో రావూరి బ్రహ్మయ్య ,గుంటమడుగు సుబ్బారామరాజు, వేమయ్య,శీహరి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర - పెనుమూరు: మండల కేంద్రం లోని పెనుమూరులో కార్యాలయం నందు 90 రోజులు 56 మంది మహిళలు టైలరింగ్ నేర్చుకుని వారికి ఉచితంగా కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగిందని ఇన్చార్జ్ ఎంపీడీవో కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం మూడు నెలలుగా మహిళలు వెలుగు కార్యాలయంలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు వారికి ఈరోజు ఉపాధి కల్పిస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

నమ్మకద్రోహం.. బాబు నైజం..!

కరోనాలో కాపాడిన చెవిరెడ్డిని కటకటలా పాలు చేశారు : మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీలోని హరితా కాలనీలో సోమవారం'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి,నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు.కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు.చంద్రబాబుకు ఓట్లు వేసినందుకు తమకు తగిన శాస్తి జరిగిందని కాలనీ వాసులు వాపోయారు. అంతకుముందు స్థానిక పార్టీ నేతలు మాట్లాడుతూ కరోనా వంటి కష్టసమయంలో అందరినీ కాపాడిన చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి కట,కటాల పాలు చేశారన్నారు.చెవిరెడ్డి అక్రమ అరెస్టును అందరూ ఖండించాలన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను, ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారని ఆరోపించారు. జగనన్న నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేసేంత వరకు పోరాడుతామని, అందుకు మీరంతా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం సహాయ కార్యదర్శి చిలమంద మునిక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు శివశంకర్‌రాజు, జిల్లాపార్టీ నాయకులు నారాయణరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి,

పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రచార విభాగం అధ్యక్షులు తుంటి సుధాయాదవ్, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మల్లెమొగ్గల ఉమాపతి, ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీలు విడుదల మాదవరెడ్డి, యశోదమ్మ, రాష్ట్ర పార్టీ మేధావుల విభాగం కార్యదర్శి అవిలాల లోకనాథరెడ్డి, ఆర్‌టీఐ అధ్యక్షులు మల్లారపు శ్రీ రాములుతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పేదల పొట్ట కొట్టడానికి ముచ్చటగా ముగ్గురు వచ్చారు.. అధికారంలోకి వచ్చాక అరచేతిలో వైకుంఠాన్ని చూపించారు.. ఓటు వేసి మోసపోయిన జనం ఎవ్వరిని అడగాలో అర్థంకాని పరిస్థితి. ఎందుకంటే చంద్రబాబును అడిగితే ఆ హామీ నేను ఇవ్వలేదంటారు.. పవన్ కల్యాణ్ అడిగితే నా చేతిలో ఏమీ లేదంటారు.. బీజేపీ వాళ్లను అడుగుదామంటే.. మాకు ఆ ఒక్క రాష్ట్రమే కాదు.. దేశమంతా చూసుకోవాలి అంటారు.. ఇదీ మన పరిస్థితి.. అవునా.. కాదా..? అని వైఎస్ఆర్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు బత్తల గోపీ ప్రజలను ప్రశ్నించడంతో సభలో పెద్ద ఎత్తున నవ్వులు విరిశాయి.

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తెలంగాణ రాష్ట్రం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ రిసార్ట్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కాలె యాదయ్య శాలువాతో సత్కరించారు. సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యేగా నిలిచి దొంగ ఓట్లు నమోదు, తుడా నిధులు గోల్ మాల్ ఇతర అంశాలపై స్పందించిన ఆయన మీ కుటుంబం చేసిన పోరాటాలు మరువలేము అని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆకాంక్షిస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం హైదరాబాదుకు చెందిన లక్ష్మీ ప్రసన్న పాసం దంపతులు రూ.50,116లు... వారి కుమార్తె నిత్య తన్వి పాసం వారి పేరుపై రూ.50,116లు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నప్రముఖులు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతల పట్టునియోజకవర్గ ఐరాల మండలం. శ్రీ స్వామివారిని దర్శించుకున్న హర్యానా రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలా మరియు మాజీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

దేవస్థానం లడ్డు పోటు నందు ఆకస్మిత తనిఖీలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండలం శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ దేవస్థానం లడ్డు పోటు నందు ఈరోజు ఆకస్మిత తనిఖీలు నిర్వహించడం జరిగింది. లడ్డు ప్రసాదం పోటు నందు తయారీ పద్ధతిపై ఆరా తీయడం జరిగింది, భక్తులకు రుచికమైన, పరిశుభ్రతతో ప్రసాదాన్ని అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు, ఏఈఓ లు రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

లిక్కర్ స్కాంను ఈడీకి అప్పగించాలి

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: లిక్కర్ స్కాంపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తీవ్ర ఆరోపణలు చేశారు. తిరుపతి రూరల్ టీడీపీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, లిక్కర్ స్కాం కేసును ఈడీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. చెవిరెడ్డి వెనుక వెంకటేశ్ నాయుడు లాంటి వ్యక్తులు చాలా మందే ఉన్నారని ఆరోపించారు.లిక్కర్ స్కాంలో జగన్ పాత్ర ఎంతైతే ఉందో, చెవిరెడ్డి పాత్ర అంతకన్నా ఎక్కువగా ఉందని ఆరోపించారు. బయటపడింది రూ.11 కోట్లు మాత్రమేనని, బయటపడకుండా దాగి ఉన్నది వందల కోట్లు కావచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణంలో తనకు సంబంధం లేదంటూ వైసీపీ నేత చెవిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధమని ఆరోపించారు.చెవిరెడ్డి రోజుకో అబద్ధం చెబుతున్నాడు. కోర్టులో ఏడ్చేవాడే, బయట అధికారులను బెదిరించే స్థితికి వచ్చాడు. ప్రజలెప్పుడో గమనించేశారు. ఇప్పుడు విశ్వసించడం లేదని మండిపడ్డారు.చెవిరెడ్డి నటన ప్రజల్ని బలికావడం లేదని, తాను ఎన్నికలకే ముందు చెవిరెడ్డి తుమ్మలగుంటకు అపరిచితుడని చెప్పానని గుర్తు చేశారు. సూత్రధారులు రాజ్ కసిరెడ్డి, వెంకటేష్ నాయుడు వంటి వారితో కలిసి విదేశీ పర్యటనలు ఎందుకు చేయాల్సి వచ్చిందో చెవిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దుబాయ్, శ్రీలంక, సింగపూర్ లాంటి దేశాల్లో నకిలీ డబ్బు మార్పిడి జరిగిన ఆధారాలు సిట్ అధికారులకు ఇప్పటికే దొరికాయిని, ఇది జగన్, చెవిరెడ్డి ముఠా స్కామ్ అని విమర్శించారు. తుడాలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు చేసిన అవినీతి, ల్యాండ్ డీలింగ్‌లు త్వరలో విజిలెన్స్ దర్యాప్తులో బహిర్గతం కానున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు చంద్రగిరిలో దొంగ ఓట్లపై ఫిర్యాదులు చేశాం.కానీ వైసీపీ రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఓట్లను చేర్పించింది. ఇప్పుడు ఆ ఫిర్యాదులన్నీ నిజమని తేలుతున్నాయి. దీనికి సహకరించిన అధికారులు ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. టిటిడి వ్యవహారంలో ఇప్పటికీ వైసీపీ అధికారుల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని, కల్తీ నెయ్యి వ్యవహారంలో చెవిరెడ్డి పాత్రపై కూడా అనుమానం ఉందని స్పష్టం చేశారు. తుమ్మలగుంట దేవాలయంలో జరిగిన అవినీతి పై ప్రభుత్వం స్పందించాలన్నారు. దేవాలయాన్ని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రికి త్వరలో లేఖ రాస్తానని పేర్కొన్నారు.ఇది మేము చేస్తున్న ఆరోపణలు కావు.ఇది సిట్ విచారణలో బయటపడుతున్న వాస్తవం. సీబీఐకి కేసు వెళ్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయిని అన్నారు.ఎన్నికల ముందు తన ఫోను,కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మల్లంగుంట సింగిల్ విండో ఛైర్మన్ మధు శేఖర్,టీడీపీ నాయకులు వేమూరు మధు, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, గణపతి నాయుడు, కురకాల్వ సుధాకర్, ముని శేఖర్, సర్పంచ్ లు ప్రదీప్ కుమార్ రెడ్డి, పిపాసి, పేరూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేయండి: తలపా దామోదరం రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవానం వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్ రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై స్ప్రేయర్లును, టార్పాలిన్ను పట్టలు, డ్రోన్లు, రోటవేటర్లును,విత్తనాలును రైతులకు అందజేసి వారిపై ఆర్థిక భారం నుంచి వారిని విముక్తి చేయాలన్నారు. రైతులు నేడు వ్యవసాయం చేయాలంటే ఆర్థిక ఇబ్బందులతో కూడుకున్నదన్నారు. రైతులకు యాంత్రీకరణ పై అవగాహన కల్పించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక గవర్నర్

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామివారిని కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, డీఎస్పీ సాయినాథ్, సీ.ఐ శ్రీధర్ నాయుడు, సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు చేయండి: గాలి మురళి నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టండి అని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు గాలి మురళి నాయుడు సిడిపిఓ కి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోమన్నారు. పెచ్చులు ఊడి పడుతున్న కేంద్రాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మురళి నాయుడుతోపాటు రామచంద్రపురం గ్రామానికి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తిరుమల దర్శన క్యూ లైన్‌లో దొంగల ముఠా

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమలలో దొంగల ముఠా రెచ్చిపోతున్నారు. స్వామివారి దర్శనార్థం క్యూలైన్లో వేచి ఉన్న భక్తులే టార్గెట్గా దొంగలు దోపిడీకి పాల్పడుతున్నారు మహిళల భక్తుల మెడలో ఉన్న మంగళ సూత్రాలు కాజేస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను తిరుమల వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు మహిళా భక్తులే టార్గెట్ గా దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు శ్రీవారి ఆలయ వెండి వాకిలి పిఎసి వసతి సముదాయాలలో కొందరి మహిళా భక్తుల మంగళ సూత్రాలను ఈ దొంగల ముఠా కాజేశారు రద్దీ తోపులాటల సమయంలో భక్తుల దృష్టి మరల్చి చాకచక్యంగా ఈ ముఠా దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది ఇద్దరు మహిళ ఫిర్యాదుతో రెండు కేసులను నమోదు చేసిన తిరుమల పోలీసులు మహారాష్ట్రకు చెందిన ఆరుగురు దొంగల ముఠాను అరెస్టు చేశారు 87 గ్రాముల బంగారు ఆభరణాలు ఒక స్కార్పియో వాహనం స్వాధీనం చేసుకున్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడితే కఠినంగా శిక్షి స్తామని పోలీసులు హెచ్చరించారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పరిసరాల శుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులైన డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు కాలానుగుణంగా పారిశుధ్య కార్యక్రమాలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ శుభ్రపరచడం, క్లోరినే షన్ కార్యక్రమాలు చేయాలన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, సిహెచ్ఓ మధుసూధన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సూపర్వైజర్ మోహన్ మురళి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని కేశవ కుప్పం పంచాయతీలోని పలసవాణి మిట్టలో అరిమేని గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సతీష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రత్యేక పూజలు కార్యక్రమంలో మంత్రి ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జీడినెల్లూరు నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగాలు వచ్చేందుకు పరిశ్రమలో ఏర్పాటుకు డాక్టర్ ఎమ్మెల్యే థామస్ ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. పిహెచ్ ఏర్పాటు చేయాలంటే అన్ని సౌకర్యాలు ఉన్నచోట ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి అన్నారు. పలసవాణి మిట్ట గ్రామస్తులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గంగమ్మ తల్లిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిరాజు గోపాల్ రాజు రవిరాజు గ్రామస్తుల ఆధ్వర్యంలో మంత్రికి ఎమ్మెల్యేను సాలువల కప్పి సన్మానించారు.

మంత్రి కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సుధారాణి, ఆర్డీవో అనుపమ, ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్దార్ నాగరాజు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వర రాజు, బిజెపి నాయకులు చిట్టిబాబు నడింపల్లి యువరాజు రాజేంద్ర రాజశేఖర్ కుమార్ రాజు టిడిపి నాయకులు చెంగల్రాయల్ యాదవ్, సోమశేఖర్ రవికుమార్ రాజేంద్రనాయుడు జనార్ధన్ రాజు వాసుదేవరెడ్డి తిరుమలనాద్ గణేష్ రాజు విశ్రాంతి విఆర్ఓ కే ప్రసాద్ సామ్మని దాసరి గణేష్ శ్రీనివాసులు యాదవ్ ఎస్.చంద్రయ్య ఏ.చంద్రయ్య పి.చంద్రయ్య నరేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వెయ్యి మందికి అన్నదానం కుంభాభిషేకానికి వచ్చినటువంటి చుట్టుపక్కల గ్రామస్తుల భక్తులు ఈ మందికి అన్నదానం గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-చిత్తూరు: రైతు సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వైసీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో యూరియా తదితర ఎరువులు రైతులకు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని పరిశీలించి జిల్లాకు ఎక్కువ మోతాదులో ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైసిపి చిత్తూర్ పార్లమెంట్ పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, చిత్తూరు, పూతలపట్టు నియోజవర్గ ఇన్చార్జులు విజయానంద రెడ్డి, సునీల్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా తదితర నేతలు పాల్గొన్నారు.

తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని అంగన్వాడీ సూపర్ వైజరు మంజుల చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ముద్దమూడి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ప్రగతి స్వచ్ఛంద సంస్థ, విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ... ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తోందని వీరు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల్లో తీసుకుని బిడ్డలను సంరక్షించుకోవాలన్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రతి గర్భిణీలు, బాలింతలు అంగనవాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం వినియోగించుకోవాలన్నారు. విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ... ప్రతినెలా ప్రతి బిడ్డ ఎత్తుకు తగ్గ బరువు పెరుగుతున్నారా లేదా అని అంగనవాడి కేంద్రాల్లో పరీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్త రాజేశ్వరి ముద్దుమూడి, దొడ్లమిట్ట, ముచ్చువోలు, ఉడములపాడు, దొమ్మరపాలెం అంగన్వాడి కేంద్రాల టీచర్లు కళావతి, మాధవి, రంగమ్మ, సులోచన దేవి, జ్యోత్స్న పాల్గొన్నారు.

కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్ ఐసిడిఎస్ పరిధిలో పలమనేరు ఐసిడిఎస్ ఆఫీస్‌లో మూడు సంఘాలు ఏఐటి యుసి, సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడి సంఘాల అంగన్వాడి వర్కర్లు, డిపార్ట్మెంట్ ఇచ్చినటువంటి మొబైల్స్ ను, సోమవారం ఐసిడిఎస్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి కి, హ్యాండ్ఓవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు అంటూ, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మినీ సెంటర్ ను మెయిన్ గా చేస్తూ జీవో వెంటనే ఇవ్వాలని, అంగన్వాడి సంఘాలను వెంటనే చర్చలకు ఇన్వైట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రగతి శీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతి, సిఐటియు, ఏఐటియు సి నాయకులు, పద్మ, అనసూయ, భారతి తో పాటు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

యాప్‌లు సపోర్ట్ చేయని మొబైల్ ఫోన్లు మాకొద్దు

విశాలాంధ్ర- సత్యవేడు: పోషణ ట్రాకర్, బాలసంజీవని వంటి యాప్లు సపోర్ట్ చేయని మొబైల్ ఫోన్లు మాకొద్దంటూ సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలువురు అంగనవాడి కార్యకర్తలు తెల్పి చెప్పారు. సోమవారం సిపిఎం మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు పలువురు తమ మొబైల్ ఫోన్లను వెనక్కి ఇచ్చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం చేరుకొని ఐసిడిఎస్ అధికారులకు మొబైల్ ఫోన్లను ఇవ్వడానికి ప్రయత్నించగా వారు నిరాకరించడంతో అక్కడే టేబుల్పై ఉంచి అంగన్వాడి కార్యకర్తలు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు నాలుగేళ్ల ముందు 2జి మొబైల్ ఫోన్ ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం మొబైల్ ఫోన్ అప్డేట్ కాకపోవడంతో లబ్ధిదారులకు అంగన్వాడి సరుకుల పంపిణీలో ముఖ ఆధారిత హాజరు,ఓటిపి,ఎఫ్ఆర్ఎస్ వంటి ఆన్లైన్ సేవలను చేయలేకపోతున్నట్టు ఆయన వివరించారు. 2జి మొబైల్ ఫోన్లు ఉండటం వల్ల నెట్వర్క్ సిగ్నల్స్ సమస్య అధికమై సకాలంలో అంగన్వాడి కేంద్రాల సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయలేకపోతున్నట్టు ఆయన చెప్పారు. అందువల్ల ఆగస్టు 5వ తేదీ నుంచి ఆన్లైన్ సేవలకు స్వస్తి పలికి ముందు పాత విధానంలో రికార్డులో నమోదు చేస్తారన్నారు. అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహార పంపిణీ సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలంటే ట్యాబులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు 5జి మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన తర్వాత అన్ని యాప్లు ఒకే యాప్లో తీసుకొచ్చి అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మురళి, అంగన్వాడి కార్యకర్తలు నిర్మల, శాంతి భువన, లక్ష్మీదేవి, ఝాన్సీ, మంజుల, సుదర్శనం, ప్రమీల గిరిజ, అనిల, శివగామి, శారద, ఇందిర పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో వాణిజ్యం ఎంతో కీలకం

విశాలాంధ్ర-పుత్తూరు: వాణిజ్యం ద్వారా సమాజాభివృద్ధి ఆర్థిక స్థిరత్వం ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ వాణిజ్య సమాజంలోని అనేక రంగాలలో అతి ముఖ్యమైన రంగమని, ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో అంతర్జాతీయ వాణిజ్యం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు అంతర్జాతీయ వ్యాపార విధానాలు, మార్కెట్ స్థితిగతులు, వివిధ దేశాల వ్యాపార స్వభావం, వినియోగదారుల ప్రవర్తన మొదలైన అంశాలపై అంతర్జాతీయ వాణిజ్యం ఆధారపడి ఉంటుందని, వాణిజ్యాన్ని గురించి అవగాహన చేసుకోవడం కామర్స్ విద్యార్థుల ముఖ్య కర్తవ్యం అని కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎ.దేవకి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ జి. గంగయ్య, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ కే. శ్రీనివాసులు, లక్ష్మీబాయి, నాగరాజు, జ్యోతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యల పై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, ప్రసన్న కుమారి లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారుల పై విశ్వాసం కలుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కౌట్స్, గైడ్స్ ఉత్తమ పౌరులను తయారుచేయాలి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: భారత్ స్కౌట్స్, గైడ్స్ సంస్థ ఆధ్వర్యంలో తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా స్కౌట్స్ ముఖ్య కమిషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్. కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేయగా, జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.గౌరీ శంకర్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరంలో మొత్తం 60 మంది (37 స్కౌట్ మాస్టర్లు, 23 గైడ్ కెప్టెన్లు) జిల్లా నలుమూలల నుండి హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమంలో స్కౌటింగ్ చరిత్ర, అడ్వాన్స్మెంట్ స్కీమ్స్, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, యూనిట్ నిర్వాహణ, రికార్డుల నిర్వాహణ తదితర అంశాలపై విలువైన మార్గదర్శనం అందించబడింది. ఈ సందర్భంగా గౌరీ శంకర్రావు మాట్లాడుతూ విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ కీలకపాత్ర పోషిస్తోంది. సమగ్ర శిక్ష ద్వారా ఇలాంటి కార్యక్రమాలకు అవసరమైన నిధులు, మద్దతు నిరంతరం అందిస్తామని తెలిపారు. అనంతరం, ఇటీవల బేసిక్ స్కౌట్ మాస్టర్, గైడ్ కెప్టెన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఇంచార్జ్ జి.విజయకుమార్, ఎం.జయరామ, స్కౌట్ మాస్టర్లు పి.మునిరత్నం, ఇ.వెంకటేశులు, సహాయ రాష్ట్ర కార్యనిర్వాహక కమిషనర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సరస్వతీ శిశుమందిర్ అభివృద్ధికి రూ.50వేలు విరాళం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో గల సరస్వతీ శిశు మందిర్ అభివృద్ధికి పెద్దకన్నలి ఇండియన్ బ్యాంకు మేనేజరు ఏవీఎస్ కే సురేష్ సోమవారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. పాఠశాల కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగిరెడ్డి, ప్రకాశ్, కలంకారీ పద్మ, డాక్టర్ లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, ఆనందరావు, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

రైలు నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: ముంగిలిపట్టు-పాకాల రైల్వే దారిలో గుర్తు తెలియని రైలు నుండి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండటానికి పాకాల రైల్వే పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. సుమారు 40-45 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి సోమవారం ఉదయం 10 గంటల సమయంలో రైలు నుండి పడి ఉంటాడని అతని కుడిచెయ్యి పై దేవి అను పేరుతో పచ్చబొట్టు ఉండి నేంద్రగుంట-పాకాల ఆర్టిసి బస్సు టికెట్ కలిగి ఉందని ఎవరైనా గుర్తు పడితే రైల్వే ఎస్ఐ రత్నమాల సెల్ 94926 29311 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బాలికల జూనియర్ కళాశాలలో కాంపిటేటివ్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ జూనియర్ కళాశాల ప్లస్ టూ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యం.పి.సి గ్రూపులో ఐఐటి, జేఈఈ లలో పట్టు సాధించాలని, చౌడేపల్లి జూనియర్ కళాశాలలో కాంపిటేటివ్ బుక్స్ మరియు రికార్డులను సోమవారం ప్రిన్సిపాల్ నాగరాజ రెడ్డి విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కళాశాల గత సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించినదని, అలా ఈ సంవత్సరం నుండి ఐఐటి, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు సైతం శిక్షణ ఇస్తున్నామని, కావున అందరూ ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచిపేరుతేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ అమరనాథ్ రెడ్డి, పరిమళ, ఆనంద్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించి అధ్యాపకు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు ఆసక్తి గల వారు ఆగస్టు 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు పీజీ, యూజెసి సెట్, ఏపీ సెట్ విద్యార్హత ఉన్నవారు అర్హులని తెలిపారు. అలాగే పిహెచ్డి చేసిన వారికి ప్రాధాన్యిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 94 90 73 8070, 98854 67637 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నా భూమిని ఆక్రమించారు.. న్యాయం చేయండి



విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ అప్పినపల్లి కి చెందిన మల్లూరు చిన్నరెడ్డెప్ప కు ఫసలీ 1390 07/08/1980 లో దిగువపల్లి రెవిన్యూ పైకి సర్వే నెంబర్ 322/5 నందు 1.36 ఎకరాల భూమిని ప్రభుత్వం వారు ఇచ్చారని, ఐతే సదరు భూమిని కుంచెంగంగులప్ప ఆక్రమించుకొని చిన్న రెడ్డెప్ప ను భూమి పైకి రానివ్వడం లేదని, ఈ సమస్య పై చిన్న రెడ్డెప్ప చౌడేపల్లి మండల మాహేనాడు మండలాధ్యక్షులు కొత్తపల్లి మణిని ఆశ్రయించగా అతను ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. సోమవారం సదరు రాష్ట్ర స్థాయి నాయకులు, యమలా సుదర్శనం,అతని బృదం తో కలసి చౌడేపల్లి తాహాశిల్దార్ ను కలసి సమస్య పై చర్చించడం జరిగినది. ఈ సమస్య పైన సానుకూలంగా స్పందించిన తాహాశిల్దార్ వెంటనే విచారణ చేయాలని గ్రామ రెవిన్యూ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీరాములు, నక్కా సురేష్, కృపామణి, రెడ్డి, సురేష్,మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృతిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. ఆడి కృతిక బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పై సోమవారం ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఆగస్టు 13 నుండి 17వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జరిగే ఈ 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు స్వీకరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం సౌకర్యం కల్పించాలని, ఆలయం పరిసరాల చుట్టూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు లు తగు బందోబస్తు నిర్వహించాలన్నారు. ఆడి కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ విద్యార్థులను స్కూల్లో చేర్పించండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలల్లో ని పిల్లలు డ్రాపౌట్స్‌గా మిగిలిపోకూడదని వారిని స్కూల్లో చేర్పించాలని బైరెడ్డిపల్లి మండల సిఆర్పి షాబుద్దీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం తీర్థం జడ్పీ హైస్కూల్ పరిధిలోని కృష్ణమూర్తి కుమారుడు రాజేష్ అనే విద్యార్థి గత సంవత్సరం తీర్థం హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతూ ఆర్థిక కారణాల వలన చదువును మధ్యలో మానేయడం జరిగినది. ఇంటి వద్ద పొలం పనులు చేసుకుంటున్న అతనిని తీర్థం హైస్కూల్ ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, మధుసూదన్ రావు, రమేష్ బాబు తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థి వద్దకు వెళ్లి విద్య వల్ల కలిగే లాభాలను వివరించి వాళ్ళకుటుంబ సభ్యులకు నచ్చజెప్పి విద్యార్థిని మళ్లీ స్కూల్లో చేర్పించడం జరిగినది. ఆ విద్యార్థికి కావలసినటువంటి పుస్తకాలను మరియు అతనికి అందించవలసిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు జరిగే విధంగా చర్యలు తీసుకొని పదవ తరగతి లో చేర్పించడం జరిగినది. ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు అన్నీ కూడా అతనికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇటువంటి డ్రాపౌట్ విద్యార్థులు ఉన్నట్లయితే మండల ఎంఈఓ రాజగోపాల్‌ని మరియు ఎంఆర్‌సి లను సంప్రదించవలసిందిగా వారు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-పుత్తూరు: డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు మరియు టీం యూపీఎస్సీ గోవిందపాలెం తనిఖీ చేసి రికార్డులు తనిఖీ చేయడం జరిగినది. యూపీహెచ్‌సి గోవిందపాలెం, యుపిహెచ్‌సి ఆరేటమ్మ కాలనీ పీహెచ్సీ గొల్లపల్లి పీహెచ్సీ పరమేశ్వర మంగళం మెడికల్ ఆఫీసర్లు మరియు ఏఎన్‌ఎంలు సూపర్వైజర్లు అందరూ సమావేశమునకు హాజరై ప్రతి ఒక్కరిని ప్రతి ప్రోగ్రాము ను రివ్యూ చేయడం జరిగినది ప్రతి గర్భవతికి చేయవలసిన పరీక్షలు గర్భవతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది ప్రతి నేషనల్ ప్రోగ్రాం గురించి ఎంక్వయిరీ చేయడం జరిగినది గర్భవతులకు అనీమియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది మరియు స్కూలు పిల్లలకు ఐరన్ టాబ్లెట్లు మరియు విటమిన్ ఏ సిరప్ ఇవ్వడం గురించి వివరించడం జరిగినది ఈనెల 12వ తేదీన నేషనల్ డి వార్మింగ్ డే జరుపబడును అందుకు అన్ని స్కూళ్లకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగిచ్చు వలనని తెలియజేయడమైనది అందరూ పనిలో టైం మెయింటెనెన్స్ చేయవలెనని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సర్వీసు చేయవలెనని మరియు రాబోయే వర్షాకాలంలో వచ్చు సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు వివరించవలెనని తెలియజేయడమైనది ఈ మీటింగ్ నందు యూపీహెచ్ సి గోవిందపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏఆర్ రమేష్ యుపిహెచ్‌సి ఆరేటమ్మ కాల నీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశ పిహెచ్సి గొల్లపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ పరమేశ్వర మంగళం పీహెచ్సీటా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమభూషణ్ డాక్టర్ చరణ్ మరియు స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్రబాబు డిపిఓ ప్రకాష్ ఏఎన్‌ఎంలు సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరిణి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి అరుణానది తీరాన ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పుష్కరణి (కోనేరు) నిర్మాణానికి భూమిపూజ జరిగింది. సోమవారం ఆలయ ప్రవేశ గేటుకు పక్కనే స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోనేరు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణ అధికారిని లత పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో కంచి కామకోటి పీఠం రుత్వికులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెన్నైకి చెందిన దాతలతో కలిసి సాంప్రదాయ బద్దంగా భూమి పూజ చేశారు. అంతకుమునుపు కంచి కామకోటి పీఠం రుత్వికులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక మండపంలో హెూమం నిర్వహించారు. తదనంతరం మంగళ వాయిద్యాలు నడుమ నవగ్రహాలకు సంబంధించి గంధం, కుంకుమ, పసుపుతో అలంకరించి పూజలు నిర్వహించిన 9 ఇటుక రాళ్లను ఎమ్మెల్యే ఆదిమూలం భూమి పూజలో భాగంగా ఈశాన్య భాగంలో తవ్విన గోతిలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ త్వరితగతన నిర్మాణ పనులు చేపట్టి పుష్కరిణి పూర్తి చేయాలని దాతలను కోరారు.కోనేరు నిర్మాణం పూర్తయితే ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు పుష్కరణలో స్థానమాచరించి స్వామివారిని దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందడానికి తనవంతు కృషి ఎల్లపుడూ చేస్తూ ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు సురేష్, భక్తులు పాల్గొన్నారు.

హథీరాంజీ మఠం భూములను చదును చేసి కబ్జా

30 మంది పేదల ఇళ్లు ధ్వంసం

బాధితుల గోడు వినిపించుకోని పోలీసులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ అవిలాల గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబరు 13లో 1.09 ఎకరాల భూమిపై చంద్రగిరి మండలానికి చెందిన ఒక రాజకీయ నేత కన్నుపడిందని, ఆయనకు స్థానిక ముఖ్య ప్రజాప్రతినిధి అండగా నిలబడటంతో నిర్ధాక్షిణంగా పేదల ఇళ్లు కూల్చివేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంతో కాలంగా ఆ భూమిలో ఇంటి నిర్మాణాలు చేసుకుని వున్నా తమ భూములను నిర్ధాక్షిణంగా ఆక్రమించారని వారు ఆరోపిస్తున్నారు. మఠం భూములపై ఎవ్వరికీ ఏలాంటి హక్కులు లేనప్పటికీ పోలీసులు సదరు రాజకీయ నేత వద్ద రిజిస్ట్రేషన్ పత్రాలు వున్నాయని, పేదల వద్ద అన్‌రిజిస్టర్ డాక్యుమెంట్లు వున్నాయని చెప్పడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మఠం భూమిపై ఎవ్వరికీ హక్కు లేనపుడు ఇప్పటికే ఆ స్థలంలో ఇళ్లు కట్టుకున్న వారిని కాదని, రాజకీయ నేతలు ఎలా ఆ భూమిలోకి ప్రవేశిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. 30 మంది ఇళ్లను కూల్చి ఒకే వ్యక్తి ఆ భూమిని కాజేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మఠం భూములపై ఎవ్వరికీ హక్కు లేకున్నా దౌర్జన్యంగా ఆక్రమించి చదును చేయడం దుర్మార్గమని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరిస్తున్నారు. మఠం అధికారులు సైతం ఆ విషయంలో పేదల పక్షాన నిలబడాలని వారు కోరుతున్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మునిసిపాలిటీలోని చిన్నరాజుకుప్పం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమ వారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్రంలో విద్యా శాఖలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ విప్లవాత్మక మార్పులు చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధనపాల్, చంద్ర యాదవ్, మధుసూదన్ రాజు, ఆదికేశవులు నాయుడు, గోవర్ధన్ నాయుడు, కుమార్ రెడ్డి, మణికంఠ, పోతుగుంట రమేష్, జనార్దన యాదవ్, పరందామయ్య పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. రెట్టగుంట హైవే పక్కన కనికలమ్మ గుట్ట సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం సోమవారం ఉదయం కనిపించింది. మృతుడు వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్యగా ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించారు. మతిస్థిమితం లేని వ్యక్తిగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి శరీరంపై ప్రత్యేక గాయాలు లేవని, ప్రాథమికంగా అనారోగ్య కారణాలవల్ల మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఇది సహజ మృతా? లేక మరేదైనా కారణముందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించేందుకు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. స్థానికులు ఎవరైనా సమాచారం తెలిస్తే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని గుడిపాల పోలీసులు కోరారు.

శేష వాహనంపై ఊరేగిన ద్రౌపదీ దేవి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీ దేవి సమేత శ్రీ ధర్మరాజు స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శేష వాహనంపై భక్తుల కోలాహల మధ్య ఊరేగారు. ఉదయం హరిజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు, సాయంత్రం హిడింభాసుదర బకాసుర వధ కార్యక్రమం వైభవంగా జరిగింది. రాత్రి 9 గంటలకు శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో అమ్మవారి విహారం భక్తులను ఆకట్టుకుంది. ఉభయదారులుగా లేట్ విశ్వనాథపల్లి కుమారులు వ్యవహరించారు. పట్టణ ప్రజలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం పొందారు.

పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే శ్రేష్టం

విశాలాంధ్ర-పలమనేరు: పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగిస్తే శ్రేష్టంగా ఆరోగ్యకరంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగ న్వాడి కేంద్రాల్లో ఆనవాయి తీగా యుద్ధ ప్రాతిపదికన ప్రజల అవగాహన కోసం నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పలమనేరు రూరల్ మండలం మొరం పంచాయితీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి లత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే పాలు తాగించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రారంభం నుండి ఆరు నెలల వరకు పాలు తాగించాలని అలా చేయడంతో బిడ్డ శారీరకంగా, ఆరోగ్యకరంగా మేధస్సు తిరిగి జ్ఞానోదయం కలుగుతుం దన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి. అనూష, ఎమ్మెస్ కె.నవనీత, అంగన్వాడి టీచర్ రెడ్డమ్మ, రేవతి, నిర్మల, జ్యోతి అమ్మ, కాంతమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

కూటమి సర్కారులో రైతులను రోడ్డున పడేశారు

వైసిపి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చెప్పింది ఒకటి, అధికారంలోకి వచ్చాక చేసేది మరోటి అని ముఖ్యమంత్రిపై ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం తిరుపతి కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. భూమన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, రైతులు అధిక ధరలకు ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఎదురవుతోందన్నారు. గిట్టుబాటు ధరలు లేక పంటలు వేసిన రైతులు నష్టపోతున్నారని, టమోటా, మామిడి, మిర్చి, పొగాకు పంటలకు సరైన ధరలు లేకపోవడంతో ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతుకు పెట్టుబడి సాయం పేరుతో రూ.20వేలు అందిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం రూ.8వేలు ఇచ్చినా, రాష్ట్రం రూ.14వేలు ఇవ్వలేదని అన్నారు. ఈ కారణంగా రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విత్తనాలు, ఎరువులు, ఉచిత బీమా, వడ్డీలేని రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాలతో రైతులను ఆదుకున్న విషయాన్ని భూమన గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సమగ్ర సేవలు అందించామని వివరించారు. ఈ ప్రభుత్వ హయాంలో మాత్రం కేవలం రూ.40 కోట్లు మాత్రమే ఎరువుల కొరకు కేటాయించడం వల్లే కొరత నెలకొందని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైఎస్సార్సీపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని తెలిపారు. ఆయనతోపాటు మాజీ డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, మాజీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి కార్పోరేషన్ చైర్పర్సన్ డాక్టర్ శిరీషా, వైఎస్సార్సీపీ సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బీరేంద్ర వర్మ, తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ, మాదవీరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, మల్లం రవిచంద్రతో కలసి గ్రీవెన్స్ డీఆర్వో నరసింహులకు ఓ వినతిపత్రాన్ని అందించారు.

కార్మికశాఖతో ఎస్వీయు పరస్పర అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖతో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరస్పర అవగాహన ఒప్పందం సోమవారం అమరావతిలో కుదుర్చుకుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, కమీషనర్ శేషగిరి బాబుతో యస్వీయూ ఉపకుపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు కలిసి ఈ ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఒక కర్మాగారాల్లో భద్రతా తర్ఫీదు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇందులో వివిధ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగుల భద్రత నైపుణ్యాలు పెంపొందించడానికి ఈ కేంద్రం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అలాగే విశ్వవిద్యాలయంలో కర్మాగారాల్లో భద్రత మేనేజ్మెంట్ పై ఒక కోర్సు కూడా ప్రారంభించబడుతుందని, ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రభుత్వం అందిస్తుంది ఉపకులపతి తెలిపారు. ఈ విభాగం ఎలక్ట్రికల్, మెకానికల్, ఎన్విరాన్ మెంటల్ సైన్స్ వంటి శాఖల వారికి మంచి ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. విద్యార్థులకు, పరిశోధకులకు, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ కర్మాగారాలలో పర్యవేక్షణ చేసి, కార్మికులకు సరైన భద్రత అవగాహన కల్పించడంలో దోహదం చేస్తుందని రిజిస్ట్రార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య చంద్రాయుడు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ రోజు కూడా సమయానికి రాని సిబ్బంది

ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్, గ్రామస్తులు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు రూరల్ మండలం లోని పెంగరగుంట గ్రామ పంచాయతీ సచివాలయంలోను రైతు సేవా కేంద్రంలోని సిబ్బంది సోమవారం ఉదయం 11 గంటల పైన కావస్తున్నా కానీ ఒక్కరుకూడా లేకపోవడంలో అక్కడికి వచ్చిన పెంగరగుంట సర్పంచ్ భువనేశ్వరి ఆమె భర్త నక్షత్రయ్యతో పాటు జిల్లా రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అయినా ఆర్ బి కే కేంద్రం నందు సంబంధిత సిబ్బంది రాకపోవడంతో ఎంపీడీవో కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. సచివాలయంకు 11 గంటలపైన కొంత ఆలస్యంగా ఒకరిద్దరు మాత్రమే వచ్చారు కానీ రైతు సేవా కేంద్రంలో ఉదయం నుంచి కూడా మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా ఇప్పటికీ కూడా రైతు సేవా కేంద్రానికి ఒక్కరూ రాలేదని రైతులు పడిగాపులు కాస్తున్నారని ఇబ్బందిపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లారీని ఢీకొన్న బస్సు.. క్లీనర్ దుర్మరణం

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట సమీపం ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బొగ్గు లారీని వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో బస్సు క్లీనర్ దుర్మరణం చెందగా.. బస్సు డ్రైవర్ సురేష్ రెడ్డితో పాటు పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా 65 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వవుంచి ఉన్నాడు. దీంతో విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణ నాయక్ దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వవుంచిన బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో వీఆర్వో వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం

పుత్తూరులో నేడు ప్రభుత్వ ఉద్యోగుల చర్చా వేదిక

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమం విజయవాడ అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ ఆదేశాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో, పుత్తూరు తాలుకా యూనిట్ ఆధ్వర్యంలో జరుగనుంది. మునిసిపల్ కార్యాలయం, పుత్తూరులో ఆగస్టు 5వ తేదీ ఉదయం 12:30 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ఉద్యోగ సమస్యలు, అభివృద్ధి అంశాలు తదితర విషయా లపై సౌహార్దపూర్వకంగా చర్చించేందుకు వేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుత్తూరు తాలుకా ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలు తెలియజేయాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోంది

వైకాపా నుండి టీడీపీలోకి పలువురి చేరిక

విశాలాంధ్ర-కోట: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరస్తుందని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం. సునీల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని సిద్దవరం, గోవిందపల్లి, దైవలదిబ్బ, దొరువుకట్ట గ్రామాలలో సోమవారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమను గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం సిద్దవరం గ్రామ సర్పంచ్ ఇంగిలాల సుజాత,రామయ్య దంపతులు వారితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 70 కుటుంబాలు,గోవిందపల్లి గ్రామంలో 20 కుటుంబాలు చిల్లకూరు దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు వారికీ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు గోవిందపల్లి గ్రామంలో తాగునీటి కోసం చిల్లకూరు రామసుబ్బారెడ్డి, సుశీలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, వెంకటేశ్వర్లమ్మ దంపతులు సొంత నిధులతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, షేక్.జలీల్ అహ్మద్,నెల్లూరు మోహన్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, రామలింగారెడ్డి, దారా సురేష్, షేక్.శంషుద్దీన్, యానాటి నారాయణ, తిరుమూరు మురళి, వాటంబేటి చెంగలరావు, ఉప్పల బాలయ్య, చల్లా సురేష్, ఇన్నమాల అనూక్, పొక్కాలి బాలాజీ, వాకా విజయ భాస్కర్ రెడ్డి, బీజేపీ నాయకులు పాపారెడ్డి. పురుషోత్తం రెడ్డి దువ్వూరు గిరిధర్ రెడ్డి, పనబాక కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా సిపిఐ జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సిపిఐ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేటలో ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. రెండవ రోజు సోమవారం ఉదయం ప్రతినిధుల మహాసభ సత్యసాయి కళ్యాణ మండపంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధుల మహాసభను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ప్రారంభించారు. దేశంలో,రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఓట్లు సీట్లు లేవు అని నిరుత్సాహపడకుండా పార్టీ ఘనమైన చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. నేడు బిజెపి అవలంబిస్తున్న విధానాలను తిప్పి కొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాత్మకంగా బలోపేతం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రతి కార్యకర్త అవగాహన చేసుకుని ప్రతి పౌరుడికి పథకాలు అందే విధంగా కమ్యూనిస్టు కార్యకర్త ముందు వుండి పోరాడాలని కోరారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలిచేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ .రామానాయుడు మాట్లాడుతూ పార్టీ వంద సంవత్స రాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో శాఖ నుండి పార్టీని బలోేఎతం చేయాలని కోరారు. నేడు రాష్ట్రంలో దేశంలో చోటు చేసుకు ంటున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు ఎప్పటిక ప్పుడు రాజకీయ చైతన్యంతో కూడిన పోరాటాలకు సిద్ధపడాలని సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి మాట్లా డుతూ ఎర్రజెండా నీడన చేరిన కార్యకర్తలు పరిపక్వ రాజకీయ నాయకులుగా తయారు అవుతున్నారని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ సామా న్యుడికి పౌష్టిక ఆహారం అందడం లేదన్నారు. మహిళలపై నిత్యం అత్యాచారాలు జరుగుతునన్నా పాలకులు పట్టించుకోవడం లేద న్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: ఆగస్టు 9,10 తేదీలలో నగిరిలో జరిగే సిపిఐ 24 మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి డాక్టర్ టి.జనా ర్దన్‌లు పిలుపిచ్చారు. సోమవారం పుంగనూరు భగత్ సింగ్ కాలనీలో అయ్యల రాజు భవన్లో నిర్వహించిన 11వ పట్టణ మహా సభలో వారు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు పార్టీ నిర్మాణాన్ని, ప్రజా సంఘాలను మెరుగు పరుచుకుంటూ భవిష్యత్ కార్యాచరణ కోసం పార్టీ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, ప్రతి వ్యక్తి అకౌంట్లో 15:లక్షల వేయడం, రైతు ఆధాయం రెట్టింపు చేయడం వంటి బూటకపు విధానాలతో నేడు ప్రజా వ్యతిరేకత పెరుగు తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సూపర్ సిక్స్ పథకాలను, విస్మరిస్తోందని, విద్యుత్ ఛార్జీలు పెంచడం, అవినీతి కార్యక్రమాలను ప్రోత్సహి స్తుందని పేర్కొన్నారు. మహాసభల్లో ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాట కార్యక్రమం రూపొందిస్తా మన్నారు. మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిడ్ డే మీల్స్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి ఎస్ కవిత, రామ్మూర్తి, మున్నా, పివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటిపట్టణ కార్యదర్శిగా కె.రామూర్తి, సహాయ కార్యదర్శిగా ఎస్.మున్నా,, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా 13 మందిలో పివి రెడ్డి, కృష్ణ రత్నమ్మ పరమేష్ మంజు వెంకటేష్ పలని ధర్మారెడ్డి ఆదెమ్మ సాయి తేజ సుబ్రమణ్యం ఎన్నికయ్యారు.

కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల తొలగింపు

- ఖండించిన ఏఈసీఈఏ జి3045
- ఉద్యోగులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు అన్యాయం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల్లో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను ప్రజాప్రతినిధుల సూచనలు, ఒత్తిళ్ల పేరుతో తొలగిస్తున్న తతంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఈసఈఏ జి3045) తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వాలు మారినా, విద్యుత్ సంస్థల్లో నియామకాలు రాజకీయ నాయకుల ఆధీనంలోనే కొనసాగుతున్నాయని, ప్రతి ప్రభుత్వం మారినప్పుడల్లా ఉద్యోగుల భద్రత అణచివేయబడుతోందని సంఘం ఆరోపించింది. తుపాన్లు, కరోనా వంటి అత్యవసర కాలాల్లో ప్రాణాలను పణంగా పెట్టి సేవలం దించిన కార్మికులను ఇప్పుడు అన్యాయంగా తొలగించడం దారుణ మని సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో రాయల చెరువు డివిజన్‌కు చెందిన ప్రతాప్ అనే కార్మికుడిని ఎలాంటి పూర్తిస్థాయి విచారణ లేకుండానే ఉద్యోగం నుంచి తొలగించడం తప్పుడు చర్యగా సంఘం ఖండించింది. నేర కేసులపై తుది తీర్పు వచ్చే వరకు ఉద్యోగులపై చర్యలు తీసుకోరాదని సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టం చేసినప్పటికీ, విద్యుత్ సంస్థలు నియమాలను పాటించకుండా అనుచితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల ఫిర్యాదులపై విద్యుత్ సంస్థలు స్పందనలేకుండా గ్రీవెన్స్‌ను విచారణ లేకుండానే మూసివేస్తూ న్యాయం జరగకుండా చేస్తున్న తీరును సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగాల తొలగింపులను తక్షణమే రద్దు చేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరిగే వరకు ఉద్యోగులను విధుల్లో కొనసాగించాలని సంఘం డిమా ండ్ చేసింది. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఉద్యో గుల తొలగింపులపై సంపూర్ణ విచారణ జరిపి న్యాయం చేయాలంటూ వినతిలో పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు గ్రీవెన్స్‌ను మళ్లీ రీఓపెన్ చేసి, నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఆదేశించినట్టు సంఘం తెలిపింది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎం.సుధాకర్, తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ ఏ.రాజు, పుత్తూరు డివిజన్ నేతలు మునిరామా, కె.ప్రతాప్‌పాల్గొన్నారు.సంఘం తరఫున 25 వేల మందివిద్యుత్‌కార్మికులపక్షానజాయింట్‌కలెక్టర్‌కుకృతజ్ఞతలు తెలిపారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వాదం అందించగా స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానన్నారు. అదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కే ప్రయత్నం చేయాలని ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతియుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఒడిశా గవర్నర్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో కర్ణాటక గవర్నర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సోమవారం కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ, ఏఈఓ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134